# ద్వితీయోపదేశ కాండము 7వ అధ్యాయము

## కనాను నుండి జనములను వెళ్లగొట్టిన తరువాత

1 నీవు స్వాధీనపరచుకొనబోవు దేశములోనికి నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చి బహు జనములను, అనగా సంఖ్యకును బలము
నకును నిన్ను మించిన హిత్తీయులు గిర్గాషీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను ఏడు
జనములను నీ యెదుట నుండి వెళ్లగొట్టిన తరువాత 2 నీ దేవుడైన యెహోవా వారిని నీకప్పగించునప్పుడు నీవు వారిని హతము
చేయవలెను, వారిని నిర్మూలము చేయవలెను. వారితో నిబంధన చేసికొనకూడదు, వారిని కరుణింపకూడదు, 3 నీవు వారితో వియ్య
మందకూడదు, వాని కుమారునికి నీ కుమార్తె నియ్యకూడదు, నీ కుమారునికి వాని కుమార్తెను పుచ్చుకొనకూడదు. 4 నన్ను అనుసరించ
కుండ ఇతర దేవతలను పూజించునట్లు నీ కుమారుని వారు మళ్లించుదురు; అందునుబట్టి యెహోవా కోపాగ్ని నీ మీద రగులుకొని
ఆయన నిన్ను త్వరగా నశింపజేయును. 5 కావున మీరు వారికి చేయవలసినదేమగా, వారి బలిపీఠములను పడద్రోసి వారి విగ్రహము
లను పగులగొట్టి వారి దేవతాస్తంభములను నరికివేసి వారి ప్రతిమలను అగ్నితో కాల్చవలెను. 6 నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత
జనము, నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయ జనముగా
ఏర్పరచుకొనెను. 7 మీరుసర్వజనములకంటె విస్తారజనమని యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచుకొనలేదు. సమస్త
జనములకంటె మీరు లెక్కకు తక్కువే గదా. 8 అయితే యెహోవా మిమ్మును ప్రేమించువాడు గనుకను, తాను మీ తండ్రులకు చేసిన
ప్రమాణమును నెరవేర్చువాడు గనుకను, యెహోవా బాహుబలముచేత మిమ్మును రప్పించి దాసుల గృహములో నుండి ఐగుప్తురాజైన
ఫరో చేతిలోనుండియు మిమ్మును విడిపించెను. 9 కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల
ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును వేయితరముల వరకు కృపచూపువాడును నమ్మతగిన దేవుడు
ననియు,తన్ను ద్వేషించువారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికిదండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను.
10 ఆయన తన్ను ద్వేషించువాని విషయముఆలస్యముచేయక బహిరంగముగా వానికి దండన విధించును. 11 కాబట్టి నేడు నేను
నీకాజ్ఞాపించు ధర్మము, అనగా విధులను కట్టడలను మీరనుసరించి నడుచుకొనవలెను.

**Deuteronomy 7** ***Intercourse with the Canaanites forbidden.*** 7:1 When the LORD thy God shall
bring thee into the land whither thou goest to possess it, and hath cast out many nations before thee, the Hittites, and the
Girgashites, and the Amorites, and the Canaanites, and the Perizzites, and the Hivites, and the Jebusites, seven nations greater
and mightier than thou; 7:2 And when the LORD thy God shall deliver them before thee; thou shalt smite them, *and* utterly
destroy them; thou shalt make no covenant with them, nor shew mercy unto them: 7:3 Neither shalt thou make marriages with
them; thy daughter thou shalt not give unto his son, nor his daughter shalt thou take unto thy son. 7:4 For they will turn away thy
son from following me, that they may serve other gods: so will the anger of the LORD be kindled against you, and destroy thee
suddenly. 7:5 But thus shall ye deal with them; ye shall destroy their altars, and break down their images, and cut down their
groves, and burn their graven images with fire. 7:6 For thou *art* an holy people unto the LORD thy God: the LORD thy God hath
chosen thee to be a special people unto himself, above all people that *are* upon the face of the earth. 7:7 The LORD did not set
his love upon you, nor choose you, because ye were more in number than any people; for ye *were* the fewest of all people: 7:8
But because the LORD loved you, and because he would keep the oath which he had sworn unto your fathers, hath the LORD
brought you out with a mighty hand, and redeemed you out of the house of bondmen, from the hand of Pharaoh king of Egypt.
7:9 Know therefore that the LORD thy God, he *is* God, the faithful God, which keepeth covenant and mercy with them that love
him and keep his commandments to a thousand generations; 7:10 And repayeth them that hate him to their face, to destroy them:
he will not be slack to him that hateth him, he will repay him to his face. 7:11 Thou shalt therefore keep the commandments, and
the statutes, and the judgments, which I command thee this day, to do them.

## విధేయులకు వాగ్దానము

12 మీరు ఈ విధులను విని వాటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా తాను నీ పితరులతో
ప్రమాణము చేసిన నిబంధనను నెరవేర్చి నీకు కృప చూపును. 13 ఆయన నిన్ను ప్రేమించి ఆశీర్వదించి అభివృద్ధి చేసి, నీకిచ్చెదనని
నీ పితరులతో ప్రమాణము చేసిన దేశములో నీ గర్భఫలమును, నీ భూఫలమైన నీ సస్యమును, నీ ద్రాక్షారసమును, నీ నూనెను, నీ
పశువులమందలను, నీ గొఱ్ఱెల మందలను, మేకల మందలను దీవించును. 14 సమస్త జనములకంటె ఎక్కువగా నీవు ఆశీర్వదింప
బడుదువు. నీలో మగవానికేగాని ఆడుదానికేగాని గొడ్డుతనముండదు, నీ పశువులలోనైన నుండదు. 15 యెహోవా నీ యొద్దనుండి సర్వ
రోగములనుతొలగించి, నీ వెరిగియున్న ఐగుప్తులోని కఠినమైన క్షయ వ్యాధులన్నిటిని నీకు దూరపరచి, నిన్ను ద్వేషించు వారందరి

మీదికే వాటిని పంపించును. 16 మరియు నీ దేవుడైన యెహోవా నీ కప్పగించుచున్న సమస్త ప్రజలను నీవు బొత్తిగా నాశనము
చేయుదువు. నీవు వారిని కటాక్షింపకూడదు, వారి దేవతలను పూజింపకూడదు, ఏలయనగా అది నీకు ఉరియగును. 17 ఈ జనములు
నాకంటె విస్తారముగా ఉన్నారు, నేను ఎట్లు వారిని వెళ్లగొట్టగలనని నీవనుకొందువేమో, వారికి భయపడకుము. 18 నీ దేవుడైన
యెహోవా ఫరోకును ఐగుప్తుదేశమంతటికిని చేసిన దానిని, అనగా నీ దేవుడైన యెహోవా నిన్ను రప్పించినప్పుడు 19 నీ కన్నులు చూచిన
ఆ గొప్ప శోధనలనుసూచక క్రియలను మహత్కార్యములను బాహుబలమును, చాచిన చేతిని బాగుగ జ్ఞాపకము చేసికొనుము. నీకు
భయము పఉట్టించుచున్నఆ జనులకందరికి నీ దేవుడైన యెహోవా అలాగే చేయును. 20 మరియు మిగిలినవారును నీ కంటబడక
దాగినవారును నశించువరకునీ దేవుడైన యెహోవా వారి మీదికి పెద్ద కందిరీగలను పంపును. 21 వారిన చూచి జడియవద్దు; నీ
దేవుడైన యెహోవా నీ మధ్యనున్నాడు, ఆయన భయంకరుడైన మహాదేవుడు. 22 నీ దేవుడైన యెహోవా నీ యెదుటనుండి క్రమ
క్రమముగా ఈ జనములను తొలగించును. అడవి మృగములు విస్తరించి నీకు బాధకములుగా నుండవచ్చును గనుక వారిని ఒక్కమారే
నీవు నాశనము చేయతగదు, అది నీకు క్షేమకరముకాదు. 23 అయితే నీ దేవుడైన యెహోవా వారిని నీకప్పగించి వారిని నశింపజేయు
వరకు వారిని బహుగా తల్లడిల్లచేయును. 24 ఆయన వారి రాజులను నీ చేతికప్పగించును. నీవు ఆకాశము క్రిందనుండి వారి
నామమును నశింపజేయవలెను; నీవు వారిని నశింపజేయువరకు ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేకపోవును. 25 వారి దేవతల
ప్రతిమలను మీరు అగ్నిచేత కాల్చివేయవలెను; వాటి మీదనున్న వెండిబంగారములను ఆపేక్షింపకూడదు. నీవు దానివలన చిక్కు
బడుదువేమో గనుక దానిని తీసికొనకూడదు. ఏలయనగా అది నీ దేవుడైన యెహోవాకు హేయము 26 దానివలె నీవు శాపగ్రస్తుడవు
కాకుండునట్లు నీవు హేయమైన దాని నీ యింటికి తేకూడదు. అది శాపగ్రస్తమే గనుక దాని పూర్తిగా రోసి దానియందు బొత్తిగా
అసహ్యపడవలెను.

***Promises if they were obedient. (12-26)***7:12 Wherefore it shall come to pass, if ye hearken to these judgments, and keep, and do them, that the LORD thy God shall keep unto thee the covenant and the mercy which he sware unto thy fathers: 7:13 And he will love thee, and bless thee, and multiply thee: he will also bless the fruit of thy womb, and the fruit of thy land, thy corn, and thy wine, and thine oil, the increase of thy kine, and the flocks of thy sheep, in the land which he sware unto thy fathers to give thee. 7:14 Thou shalt be blessed above all people: there shall not be male or female barren among you, or among your cattle. 7:15 And the LORD will take away from thee all sickness, and will put none of the evil diseases of Egypt, which thou knowest, upon thee; but will lay them upon all *them* that hate thee. 7:16 And thou shalt consume all the people which the LORD thy God shall deliver thee; thine eye shall have no pity upon them: neither shalt thou serve their gods; for that *will be* a snare unto thee. 7:17 If thou shalt say in thine heart, These nations *are* more than I; how can I dispossess them? 7:18 Thou shalt not be afraid of them: *but* shalt well remember what the LORD thy God did unto Pharaoh, and unto all Egypt; 7:19 The great temptations which thine eyes saw, and the signs, and the wonders, and the mighty hand, and the stretched out arm, whereby the LORD thy God brought thee out: so shall the LORD thy God do unto all the people of whom thou art afraid. 7:20 Moreover the LORD thy God will send the hornet among them, until they that are left, and hide themselves from thee, be destroyed. 7:21 Thou shalt not be affrighted at them: for the LORD thy God *is* among you, a mighty God and terrible. 7:22 And the LORD thy God will put out those nations before thee by little and little: thou mayest not consume them at once, lest the beasts of the field increase upon thee. 7:23 But the LORD thy God shall deliver them unto thee, and shall destroy them with a mighty destruction, until they be destroyed. 7:24 And he shall deliver their kings into thine hand, and thou shalt destroy their name from under heaven: there shall no man be able to stand before thee, until thou have destroyed them. 7:25 The graven images of their gods shall ye burn with fire: thou shalt not desire the silver or gold *that is* on them, nor take *it* unto thee, lest thou be snared therein: for it *is* an abomination to the LORD thy God. 7:26 Neither shalt thou bring an abomination into thine house, lest thou be a cursed thing like it: *but* thou shalt utterly detest it, and thou shalt utterly abhor it; for it *is* a cursed thing.